నేడు 'మనూ'లో వర్క్‌షాప్

రాయదుర్గం: ఉర్దూ జర్నలిస్టులకు నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్ (ఎన్‌సీపీయూఎల్),'మనూ' మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజమ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్‌సీపీయూఎల్ వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ శిక్షణ మూడు రోజులపాటు సాగుతుంది. కార్యక్రమంలో ఉర్దూ డైలీ సియాసత్ మేనేజర్ ఎడిటర్ అమీర్ అలీఖాన్, న్యూఢిల్లీ భారత్ న్యూస్ నెట్‌వర్క్ సీఈఓ , ఎడిటర్ ఇన్ చీఫ్ డాక్టర్ సర్ఫరాజ్‌సైఫీ అతిథులుగా పాల్గొంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఉర్దూ జర్నలిస్టులు పాల్గొంటారు.

'ఎస్కీ'లో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం

రాయదుర్గం: 'ఎస్కీ' క్యాంపస్‌లో సోమవారం ఏడు శిక్షణా కార్యక్రమాలను ఒకేసారి ప్రారంభించారు. అనంతరం 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ క్యాంపస్‌లో భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తోందన్నారు. ఉత్తరాఖండ్, పుదుచ్చేరి, చండీఘడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన వివిధస్థాయి అధికారులు, ఉద్యోగులు శిక్షణలో పాల్గొనేందుకు వచ్చారు. 'ఎస్కీ' అధికారులు విద్యాసాగర్, ఆర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ యుఎస్ జ్యోతి, డాక్టర్ విద్యాసాగర్, అనితాఅగర్వాల్, సయ్యద్ అస్గర్, సాయికిషోర్, నరేష్, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజావాణి.. 14 ఫిర్యాదులు



ఫిర్యాదులు అందజేస్తున్న ప్రజలు

చందానగర్: చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై 14 ఫిర్యాదులు వచ్చాయని ఉపకమిషనర్ శశిరేఖ తెలిపారు. టౌన్ ప్లానింగ్ 7, ఇంజనీరింగ్ 6, శానిటేషన్ 1 ఫిర్యాదు వచ్చాయన్నారు. వెంటనే ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ మణికరణ్, ఈఈ ఇందిరాబాయ్, ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రవికుమార్, ఇంజనీరింగ్ డీఈ దుర్గాప్రసాద్, ఎంటమాలజీ, యూబీడీ అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శ్రీనాథ్‌గౌడ్


శ్రీనాథ్‌గౌడ్‌ను సత్కరించిన డిపో అధికారులు, ఉద్యోగులు

రాయదుర్గం: హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శ్రీనాథ్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనాథ్‌గౌడ్ ఇప్పటి వరకు నల్గొండ డిపో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. సోమవారం విధుల్లో చేరిన ఆయనకు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎం శ్రీనాథ్‌గౌడ్ మాట్లాడుతూ డిపో అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 12 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా 12 మందికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

పోషణ మాసం.. అవగాహన సదస్సు

పటాన్‌చెరు టౌన్: ఆరోగ్య సమాజం కోసం పోషణమాసంను నిర్వహిస్తున్నట్లు పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌమ్య అన్నారు. సోమవారం పటాన్‌చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'పోషణమాసం' పేరుతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు బలహీనంగా ఉండడం వల్ల చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని, మరో వైపు యుక్త వయసు బాలికల్లో రక్తహీనత, ఇతర అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బాలల సంరక్షణ సమస్యలు, డ్రగ్స్ నిర్మూలన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి లింగం, కళాశాల ప్రిన్సిపల్ మురళి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


బాలాత్రిపురసుందరిగా రాజరాజేశ్వరీదేవి


గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో..


రాయదుర్గంలోని ఊరపోచమ్మ ఆలయంలో..


గౌలిదొడ్డి ఆలయంలో..

దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

గచ్చిబౌలి/రాయదుర్గం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజతో ఉత్సవాలు మొదలయ్యాయి. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని ఆలయాల్లో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. రాయదుర్గంలోని ఊరపోచమ్మ ఆలయంలో అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవిగా దర్శనం ఇచ్చారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమార్చనలు, లలితా సహస్ర పారాయణం చేశారు. కొండాపూర్, కొత్తగూడ, ఇందిరానగర్, ఖాజాగూడ సాయిఐశ్వర్య కాలనీ, రాయదుర్గం, మధురానగర్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, గోపన్‌పల్లితండా ప్రాంతాలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.


శివసాయిక్షేత్రంలో.. పూజల్లో భక్తులు


రాయదుర్గం ఊరపోచమ్మ ఆలయంలో..



విద్యుత్ సమస్యలు ఉంటే...

చందానగర్ : వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటే కింది నెంబర్లను సంప్రదించవచ్చు అని ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

- శ్రీనివాస్ రెడ్డి ఏఈ : 87124 72702
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 87124 72711
- మోహన్‌రావు, లైన్ ఇన్‌స్పెక్టర్ : 87124 87764 (కెఎస్‌ఆర్, పీజేఆర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, శ్రీరాంనగర్, వేముకుంట, జవహర్ కాలనీ)
- జీవన్, లైన్ ఇన్‌స్పెక్టర్ : 87124 87754 (శంకర్‌నగర్, సురక్ష ఎన్‌క్లేవ్, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, విద్యానగర్, రెడ్డి కాలనీ, రాజేంద్ర రెడ్డి కాలనీ, పద్మజ కాలనీ, గౌతమీనగర్, దీప్తిశ్రీ నగర్, శాంతినగర్)
- రమేష్ ఏఎల్ఎం : 97009 05903 (పీజేఆర్ ఎన్‌క్లేవ్, కెఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్)
- వెంకటేష్ ఏఎల్ఎం : 99891 85419 (శాంతినగర్, దీప్తిశ్రీనగర్)
- రమేష్ ఆర్టిసన్ : 91777 72323 (సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, విద్యనగర్, సత్య ఎన్‌క్లేవ్, గౌతమీనగర్)
- కుమార్ ఆర్టిసన్ : 95536 14407 (ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్)

రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు


ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మియాపూర్ : మియాపూర్ జేపీఎన్‌నగర్ కాలనీలో రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణలను సోమవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ పర్యవేక్షణలో జేపీఎన్‌నగర్‌లో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన బోర్డులు, వ్యాపారాలను తొలగించారు. మరలా ఆక్రమణలు చేపట్టినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్లపై వ్యర్థాలు

మియాపూర్ : దీప్తిశ్రీనగర్ కాలనీలో ప్రధాన రోడ్లపై సంత ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. ప్రతి ఆదివారం కాలనీలోని ప్రధాన రహదారులపై సంత ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు పాడైన కూరగాయలు, చెత్తచెదారాలను రోడ్లపైనే వదిలేయడంతో అపరిశుభ్రత నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీల్లోని ఖాళీ ప్రదేశాల్లో సంతను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


దీప్తిశ్రీనగర్ కాలనీలో ..

నేటి నుంచి నాదబ్రహ్మోత్సవ్-2025

మాదాపూర్: మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నేటి నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పదిరోజుల పాటు నాదబ్రహ్మోత్సవ్- 2025ను ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా ఓ మహిళామూర్తిని ధైర్య అవార్డుతో సత్కరించనున్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు అమ్మవారికి ఒక్క వాహన అలంకారం, ప్రముఖ, వర్ధమాన కళాకారుల చేత సంకీర్తన అలంకారం , నృత్య అలంకారం చేయిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు రోజు సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల వరకు ప్రముఖ కళాకారులచే అన్నమాచార్య కీర్తనలతో నాద నివేదన చేయనున్నట్టు పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తెలిపారు.

నవోదయ దరఖాస్తు గడువుతేదీ పెంపు

రాయదుర్గం: జవహర్ నవోదయ విద్యాలయాలలో 9వ తరగతి, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీని పెంచినట్లు గోపన్‌పల్లి జేఎన్‌వి రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ విజయభాస్కర్ సోమవారం తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరంలో ఆయా తరగతుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా పొందాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారి ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

హానర్ అక్వాంటీస్‌కు అవార్డులు

రాయదుర్గం: గ్రాండ్ గణేష్ అవార్డ్స్-2025 సీజనల్-6లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోపన్‌పల్లిలోని హానర్ అక్వాంటీస్ అపార్ట్‌మెంట్ పలు అవార్డులను సాధించింది. గణేష్ ఉత్సవాల నిర్వహణను పరిశీలించి మూడు కేటగిరిలలో అవార్డులను అందించారు. ముఖ్యంగా యువశక్తి, డిజిటల్ స్టోరీ టెల్లింగ్, ఇన్‌క్లూజివ్ లివింగ్ అవార్డుల కేటగిరిలలో అవార్డులు అందించారు. అంతేకాకుండా 'తేజస్విని నారి' సొసైటీ స్పెషల్ జ్యూరీ అవార్డును కూడా అందించారు. ఈ అవార్డులను హానర్ అక్వాంటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్వీకరించారు.

ఉత్సాహంగా 'రామాయణం ద్వారా ప్రయాణం'


'రామాయణం ద్వారా ప్రయాణం'పై స్టోరీ టెల్లింగ్, వర్క్‌షాప్‌లో చిన్నారులు

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 'రామాయణం ద్వారా ప్రయాణం'పై స్టోరీ టెల్లింగ్, వర్క్‌షాప్ ఉత్సాహంగా సాగింది. 3-7 సంవత్సరాల వయస్సు పిల్లల కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహించడంలో కీలకపాత్ర పోషించే ట్రెల్‌బ్లేజర్స్, స్టోరీ వీవర్స్ అయిన పూర్వ, కోమల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఇతిహాసంలోకి తీసుకెళ్లడం, ఇంటరాక్టివ్ పద్ధతిలో సజీవంగా తీసుకురావడమే లక్ష్యంగా కార్యక్రమం సాగింది. విద్యార్థులు రాముడు, సీత, హనుమంతుడు తదితర పాత్రలను కళ్ల ముందు ఆవిష్కరించారు.



దేవీ నవరూపిణి ..

మాదాపూర్: కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు, శారీస్ ఆఫ్ ఇండియా మేళాలో భాగంగా సోమవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శిల్పారామం సిబ్బంది బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో లలిత పాటలు, లలిత నవరూపిణి, నృత్యరూపకం ఏర్పాటు చేశారు. చంద్రబాల, ఫణిబాల శిష్యబృందం అంబ కృతులను ఆలపించారు. రవిచంద్ర శిష్యబృందం దేవీ నవరూపిణి నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. నివేదిత, వైష్ణవి, వరుని, హంసిని, కావ్య, భార్గవి, శ్రేయ తదితరులు పాల్గొన్నారు.





ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లో స్వచ్ఛతా హీ సేవ

రాయదుర్గం: కేంద్ర ప్రభుత్వ ఆదేశంపై 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ-హైదరాబాద్ క్యాంపస్‌లో అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఫ్యాకల్టీ, విద్యార్థులు, అధికారులు సోమవారం క్యాంపస్‌ను శుభ్రం చేశారు. చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు.

సఫాయిమిత్ర సురక్ష శిబిరం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. క్యాంపస్‌లో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య పరీక్షలు చేయించారు. విధుల నిర్వహణలో రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని వారికి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ ఫ్యాకల్టీ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్యాంపస్‌ను శుభ్రం చేస్తున్న ఫ్యాకల్టీ, విద్యార్థులు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడ సిద్ధార్థ ఎన్‌క్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం రూ. 5 లక్షల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధికి ప్రతీకగా పటేల్‌గూడను తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

29న బతుకమ్మ వేడుక

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పాత రామచంద్రాపురంలో ఈనెల 29వ తేదీ బతుకమ్మ పండుగ, అక్టోబర్ 2వ తేదీన దసరా పండగను జరుపుకోవడానికి నిర్ణయించినట్లు మాజీ సర్పంచ్ వి.రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం రామచంద్రాపురంలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీలో ప్రధాన మంత్రి జన్మదినంను పురస్కరించుకొని సేవా పక్షంలో భాగంగా సోమవారం బీజేపీ నాయకులు చెట్ల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఎం. కాంతారావు, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీరెడ్డి ఆధ్వర్యంలో చెట్లకు కొట్టిన మేకులు, పోస్టర్లు, కరెంటు తీగలు తొలగించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకులు ఏ. గోపాల్‌రావు, కార్యక్రమం కన్వీనర్ రిపన్‌రాజు, కో కన్వీనర్‌లు కే.వేణు, బాగంబీర్ మనోజ్, డివిజన్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి శ్రీనివాస్, మహిళా నాయకులు వెంకటేశ్వరనగర్ జయశ్రీ, మమత, డివిజన్ ఉపాధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కనకచంద్రం , కరుణాకర్ రావు, నరసింహులు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.


వివేకానందనగర్ కాలనీలో చెట్ల పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎం. కాంతారావు, డాక్టర్.వంశీరెడ్డి తదితరులు


ఈర్ల చెరువు పార్కు


వాకింగ్ ట్రాక్


వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు


అసంపూర్తిగా అలుగు నిర్మాణం

ఈర్ల చెరువు సుందరీకరణ ఎప్పుడు..?

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు సుందరీకరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మేయర్ దత్తత తీసుకున్నా పార్కులో అభివృద్ధి కనపడడం లేదు. చెరువు ముఖద్వారం నుంచి 200 మీటర్ల వాకింగ్ ట్రాక్ తప్ప పార్కు అభివృద్ధి కనిపించడం లేదు. బేబి పాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి వదిలేశారు. వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగాయి. చెరువు అలుగు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. రాత్రి సమయాలలో అసంఘటిత కార్యకలాపాలకు నెలవుగా మారింది. వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా పచ్చదనం పెంచడంతో బాటు అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

-చందానగర్


మురుగుమయంగా ఈర్ల చెరువు


వాకింగ్ ట్రాక్‌లో మద్యం సీసాలు

అభివృద్ధి చేయాలి



ఈర్ల చెరువు పార్కుపై మేయర్ ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసే విధంగా అధికారులను ఆదేశించాలి. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలి.

- సి.బి.రెడ్డి, మైత్రినగర్

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి



చెరువు సుందరీకరణలో భాగంగా అసంపూర్తిగా ఉన్న పనులు తక్షణమే ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. అసంఘటిత కార్యకలాపాలు జరగకుండా చూడాలి.

-రవి, మదీనాగూడ